క్లుప్తంగా

విత్తన శుద్ధితో రైతులకు మేలు



ప్రత్తిపాడు: విత్తన శుద్ధితో రైతులకు మేలు చేకూరుతుందని మండల వ్యవసాయాధికారి షేక్ సుగుణ బేగం తెలిపారు. మండల పరిధిలోని యనమదల, తుమ్మలపాలెం గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతులు కచ్చితంగా పంట నమోదు చేయించుకోవాలన్నారు. కిసాన్ డ్రోన్లు అందుబాటులో ఉన్నాయని, ఆసక్తి ఉన్న రైతులు వ్యవసాయశాఖ కార్యాలయంలో సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది వి. గోపి, యేసు రత్నం రైతులు పాల్గొన్నారు.

బాలు నాయక్‌కు డాక్టరేట్ ప్రదానం



ఏఎన్‌యూ: ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఇంగ్లిష్ విభాగ పరిశోధకుడు డి.బాలు నాయక్‌కు యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసిందని రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ పి.సుధాకర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంగ్లిష్ విభాగ పరిశోధనా పర్యవేక్షకులు ఆచార్య బి.కరుణ పర్యవేక్షణలో 'ఏ కంపారటీవ్ స్టడీ ఆఫ్ ఎల్ఎస్ఆర్‌డబ్ల్యూ ప్రొఫెసియెన్సీ ఎమాంగ్ ట్రైబల్ అండ్ నాన్- ట్రైబల్ స్టూడెంట్స్ ఇన్ సెలెక్టెడ్ డిస్ట్రిక్ట్స్ ఆఫ్ సౌత్ కోస్టల్ ఆంధ్రప్రదేశ్' అనే అంశంపై పరిశోధనా గ్రంథం సమర్పించినందుకుగాను బాలు నాయక్‌కు డాక్టరేట్ ప్రదానం చేయడం జరిగిందన్నారు.

పండ్ల తోటల పెంపకం మేలు



ప్రత్తిపాడు: ఉపాధి హామీ పథకం ద్వారా రైతులు పండ్ల తోటల పెంపకానికి అవకాశం ఉందని ప్రత్తిపాడు ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో ఎస్. ఏడుకొండలు తెలిపారు. మండల పరిధిలోని గొట్టిపాడుకు చెందిన రైతు ఆలపాటి శివరాంప్రసాద్ పొలంలో సపోట మొక్కల సాగును మంగళవారం ప్రారంభించారు. 19 రకాల పండ్ల తోటలను సాగు చేయవచ్చని చెప్పారు.

గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి



చేబ్రోలు: గ్రామాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని చేబ్రోలు ఎంపీడీవో టి.ఊహారాణి అన్నారు. చేబ్రోలు మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం గ్రామ పంచాయతీ పురోగతి సూచికపై ఒక రోజు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సమావేశంలో ఎంపీడీవో మాట్లాడుతూ శిక్షణలో నేర్చుకున్న అంశాలను గ్రామాల్లో అమలు చేయాలని, అన్నింటిపై అవగాహన పెంచుకోవాలన్నారు. రీసోర్స్ పర్సన్లు టి.సాయి శ్రీనివాస్, ఎస్‌వీఎల్ త్రివేణి, బి.ఆదినారాయణ శిక్షణ ఇచ్చారు. డిప్యూటీ ఎంపీడీవో రవిశంకర్, ఎంఈవో సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

కౌలు రైతులు కార్డులు పొందాలి



కోతివానిపాలెం(కాకుమాను): ఖరీఫ్ సీజన్ ప్రారంభం కానున్న దృష్ట్యా కౌలు రైతులు తప్పని సరిగా గుర్తింపు కార్డులు పొందాలని పొన్నూరు సహాయ వ్యవసాయ సంచాలకులు వి.రామకోటేశ్వరి అన్నారు. మండలంలోని కోతివానిపాలెం, బోడిపాలెం గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. రామకోటేశ్వరి మాట్లాడుతూ పచ్చిరొట్ట వేస్తే భూసారం పెరగడంతోపాటు అధిక దిగుబడులు సాధించవచ్చునని ఆమె తెలిపారు. ఏవో సుధాకర్, సిబ్బంది, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

పండ్ల సాగుపై రైతులు ఆసక్తి చూపాలి

కాకుమాను: రైతులు వ్యవసాయంతోపాటు పండ్ల సాగు పట్ల ఆసక్తి చూపి లాభాలు పొందాలని డ్వామా అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ బి.శ్యామలాదేవి అన్నారు. మండల కేంద్రం కాకుమానులో మంగళవారం ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామానికి చెందిన రైతు పంగులూరి రామకృష్ణ పొలంలో డ్రాగన్ ఫ్రూట్ మొక్కలను నాటారు. తహసీల్దార్ బి.వెంకటస్వామి, ఎంపీడీఓ కె.యుగకీర్తి, ఏపీఓ సింగారావు, గ్రామ సర్పంచ్ పసుపులేటి శివకుమారి, మామిళ్లపల్లి రాంగోపాల్ పాల్గొన్నారు.

వైఎస్సార్‌కు ఘన నివాళి

- వైఎస్సార్ సేవలు చిరస్మరణీయం
- పొన్నూరులో ఘనంగా మహానేత జయంతి వేడుకలు

పొన్నూరు: ప్రజల సంక్షేమం కోసం ఆరోగ్యశ్రీ, ఫీజు రీయంబర్స్‌మెంట్, రైతులకు ఉచిత విద్యుత్ వంటి అనేక పథకాలు అమలు చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి అని వైఎస్సార్‌సీపీ నాయకులు పేర్కొన్నారు. వైఎస్సార్ జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పించారు. పొన్నూరు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో వైఎస్సార్ జయంతిని ఘనంగా నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పట్టణం, మండలాల్లో ర్యాలీలు నిర్వహించారు. పల్లెల్లో మహానేత విగ్రహాలకు పాలాభిషేకాలు జరిగాయి. కేకులు కట్ చేసి సందడి చేశారు.



పొన్నూరు: పొన్నూరు వైఎస్సార్ సీపీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ



పెదకాకాని: వేడుకల్లో పాల్గొన్న రాజ్యసభ సభ్యుడు ఆళ్ల అయోధ్యరామిరెడ్డి, పొన్నూరు నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ తదితరులు

■ పొన్నూరు పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో అంబటి మురళీకృష్ణ తదితరులు వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా అంబటి మురళీకృష్ణ మాట్లాడుతూ వైఎస్సార్ సుపరిపాలనను గుర్తు చేశారు. ఆరోగ్యశ్రీ పథకంతో పేదలకు ఉచితంగా కార్పొరేట్ వైద్యం అందించిన మహనీయుడని కొనియడారు. ఫీజురీయంబర్స్‌మెంట్ ఇచ్చి పేద విద్యార్థుల ఉన్నత చదువుకు బాటలు వేశారన్నారు. జలయజ్ఞంతో నూతన సాగునీటి ప్రాజెక్టులు చేపట్టారని, రైతులకు ఉచిత విద్యుత్ అమలు చేసి వ్యవసాయాన్ని పండుగ చేశారన్నారు. తండ్రి వైఎస్సార్ బాటలో తనయుడు వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తన ఐదేళ్ల పాలనలో జనరంజక పాలన అందించారని అన్నారు. అనంతరం ఐలాండ్ సెంటర్, కూరగాయల మార్కెట్ సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహాలకు అంబటి మురళీకృష్ణ పాలాభిషేకం చేశారు. కేక్ కట్ చేసి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఐలాండ్ సెంటర్‌లోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి కూడా నివాళులర్పించారు. మునిపల్లె, చింతలపూడి గ్రామాల్లో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ భవనం పద్మలీల, వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ రూత్ రాణి, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆకుల వెంకటేశ్వరరావు, మండల అధ్యక్షులు చింతలపూడి మురళీకృష్ణ, యువజన విభాగ అధ్యక్షులు చుండూరు వీరయ్య, ఇంటిలెక్చువల్ ఫోరం అధ్యక్షులు నల్లమోతు రవీంద్రబాబు, మహిళా విభాగం అధ్యక్షురాలు కూచిపూడి మరియారాణి, నాయకులు షేక్ నాజర్, అంబటి వెంకటేశ్వరరావు, అమిరినేని సాంబయ్య, షేక్ మాము, మూర్తిరాజు, దేవరకొండ గోపి, కె.సుషోభిత, షేక్ షర్మిల, మండ్రు అనిత, గేరా కుమారి, లంకపోతు పిచ్చిరెడ్డి, టి. రాజశేఖర్, చైతన్య, గేరా సుబ్బయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదల పాలిట పెన్నిధి

చేబ్రోలు: సంక్షేమ పాలనకు పునాది వేసిన మహానేత ప్రజల గుండెల్లో నిలిచిపోయారని వైఎస్సార్ సీపీ పొన్నూరు నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ అన్నారు. చేబ్రోలు మెయిన్‌రోడ్డులోని పాతపోలీసు స్టేషన్ సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహం జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహానికి అంబటి మురళీకృష్ణ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కేక్ కట్ చేశారు. సమీపంలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా అంబటి మాట్లాడుతూ రాజకీయాల్లో వైఎస్సార్ లాంటి నాయకులు కొద్ది మంది మాత్రమే ఉంటారన్నారు. గత ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్ అడ్డగోలు హామీలు ఇచ్చి ఇప్పుడు ప్రజలను మోసం చేశారన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేయటానికి అందరూ కృషి చేయాలన్నారు. వైఎస్సార్‌సీపీ మండల పార్టీ అధ్యక్షుడు ఆళ్ళ శ్రీరామిరెడ్డి, వివిధ గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు కొక్కిగడ్డ కిరణ్‌కుమార్, బి.విజయకుమార్, వై.మమత, బాలచంద్రయ్య, వెంకట్రావు, శ్రీరెడ్డి, బి.భాస్కరరెడ్డి, కొల్లి శేషిరెడ్డి, ఉదయ్, వేణుగోపాలరావు, అన్నదాసు సుబ్బారావు, నాగేశ్వరరావు, కేశవరెడ్డి, చొడయ్య తదితరులు పాల్గొన్నారు.

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి

పెదకాకాని: దేశంలోనే గొప్ప పరిపాలనాదక్షుడిగా వైఎస్సార్ పేరు పొందారని రాజ్యసభ సభ్యుడు ఆళ్ళ అయోధ్యరామిరెడ్డి అన్నారు. పెదకాకాని సెంటర్‌లో నిర్వహించిన వైఎస్సార్ జయంతి వేడుకలకు ఆయనతోపాటు పొన్నూరు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మండల పార్టీ అధ్యక్షుడు ముడియాల మల్లికార్జునరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆళ్ళ అయోధ్యరామిరెడ్డి మాట్లాడుతూ.. అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పరిపాలన చేసిన వైఎస్సార్ రాష్ట్ర ప్రజల హృదయాలలో చెదరగని ముద్ర వేశారన్నారు. అన్ని వర్గాల శ్రేయస్సును ఆకాంక్షిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి చేశారని తెలిపారు. ప్రతి పేద విద్యార్థి ఉన్నత చదువులు చదువుకోవాలని, ప్రతి ఒక్కరికి ఉచిత వైద్య అందాలని ఫీజురీయంబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ, రైతుల శ్రేయస్సు కోరుతూ పథకాలు ప్రవేశపెట్టి దేశ చరిత్రలోనే సంక్షేమ పాలనకు శ్రీకారం చుట్టారని కొనియాడారు. ఆయన బాటలోనే ఆయన తనయుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా పరిపాలన సాగించారన్నారు.

ఆ జ్ఞాపకాలు పదిలం

పొన్నూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త అంబటి మురళీ కృష్ణ మాట్లాడుతూ మహనీయుడు వైఎస్సార్ జ్ఞాపకాలు పదికాలాల పాటు ప్రజల హృదయాల్లో పదిలంగా ఉంటాయని అన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ల సూపర్‌సిక్స్ మాయాజాలాన్ని నమ్మి మోసపోయామని ప్రజలు బాధ పడుతున్నారన్నారు. ముందుగా పెదకాకాని ప్రధానసెంటర్‌లో వైఎస్సార్, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కత్తిరించి వేడుకలు జరుపుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ తుల్లిమిల్లి శ్రీనివాసరావు, జెడ్పీటీసీ సభ్యురాలు గోళ్ళ జ్యోతి, సర్పంచులు గోళ్ళ స్వరూపరాణి (పెదకాకాని), పిట్టు శివకృష్ణారెడ్డి (అగతవరప్పాడు), జిల్లా బీసీ సంఘం అధ్యక్షుడు తాడిబోయిన వేణుగోపాల్, జిల్లా యాక్టివిటీ కమిటీ కన్వీనర్ వుయ్యూరు సతీష్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు షేక్ షహనాజ్, మందాళ శివారెడ్డి, భీమవరపు కృష్ణారెడ్డి, కూచిపూడి మధు, సురేష్, భీమవరపు విజయలక్ష్మి, చాగంటి మురళీమోహన్‌రెడ్డి, శివాబత్తుని దయానంద్, సుంకర కృష్ణారెడ్డి, ఆలపాటి రాఘవ, ఆత్మకూరి శేషిరెడ్డి, దంతాల శ్రీనివాసరావు, అమ్మిశెట్టి శివశంకరరావు, ఆలా శ్రీనివాసరావు, పలువురు ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

కాకుమానులో...

కాకుమాను: కాకుమాను ఎస్సీ కాలనీలో మండల ఉపాధ్యక్షుడు పెదపూడి కపిల్ ఆధ్వర్యంలో మహానేత విగ్రహానికి నివాళులు అర్పించారు. మాజీ సర్పంచ్ నన్నపనేని కిషోర్‌బాబు, కాకుమాను ఎంపీటీసీ-2 కానుగుల పరమేశ్వరరావు, మూకిరి సుబ్బారావు పాల్గొన్నారు.

■ **కొమ్మూరులో....** మండల కన్వీనర్ గేరా పున్నారావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ రామినేని శ్రీనివాసరావు, సర్పంచ్ గేరా జ్యోతి, మైనార్టీ మండల కన్వీనర్ పొన్నూరు షేక్ కలిముల్లా, ముజావర్ షేక్ లతీఫ్ అలీ, కార్యకర్తలు పాల్గొన్నారు.

■ **బీకేపాలెంలో...** స్థానికంగా జరిగిక కార్యక్రమంలో నాయకులు కొత్త అమేష్, కాంద్రు హైమారావు, తదితరులు పాల్గొన్నారు. బోడిపాలెంలో కూడా వేడుకలు జరిగాయి.

గుంటూరు రూరల్ మండలంలో..

ప్రత్తిపాడు: గుంటూరు రూరల్ మండలం నగరాల్లో వైఎస్సార్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. అమరావతి రోడ్డు నగరాలులోని వైఎస్సార్ విగ్రహం వద్ద మండల పార్టీ అధ్యక్షుడు ఆళ్ల శ్రీనివాసరెడ్డి, కుమ్మరి కార్పొరేషన్ మాజీ చైర్మన్ మండెపూడి పురుషోత్తం తదితరులు వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. వెంగళాయపాలెం గ్రామంలో పార్టీ నాయకులు కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. బొంతపాడులో అనాథాశ్రమంలో పార్టీ నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు దారం అశోక్ ఆధ్వర్యంలో బాలలకు అన్నదానం నిర్వహించారు. అనంతరం చిన్నారులతో కలసి కేక్ కట్ చేశారు.

పలు గ్రామాలలో..

చేబ్రోలు: మండల పరిధి వేజండ్ల గ్రామంలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పించారు. అన్నదానం చేశారు. వీరనాయకునిపాలెం గ్రామంలో అన్నదాన జరిగింది. మంచాలలో నాయకులు అన్నదాసు సుబ్బారావు, జి. అంకమ్మరావు, అన్నదాసు వెంకటేశ్వర్లు, అశోక్, అనిల్, సుబ్రమణ్యం, రవికుమార్, గణేష్ తదితరులు పాల్గొన్నారు. గొడవర్రు, శలపాడు, వడ్లమూడి, శేకూరు, నారాకోడూరు గ్రామాల్లో ఘనంగా వేడుకలు జరిగాయి.

అడవితక్కెళ్లపాడులో...

గుంటూరు రూరల్: మండలంలోని 41వ డివిజన్ అడవితక్కెళ్లపాడులో వైఎస్సార్ జయంతి వేడుకల్లో ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి బలసాని కిరణ్‌కుమార్ ముఖ్య అతిథిగా కేక్ కట్ చేశారు. నేతలు, తదితరులు పాల్గొన్నారు.

పెదకాకాని: మండలంలోని పెదకాకాని, వెనిగండ్ల, అగతవరప్పాడు, నంబూరు, తక్కెళ్లపాడు, వెంకటకృష్ణాపురం, తంగెళ్లమూడి, అనుమర్లపూడి గ్రామాల్లో వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మంగళవారం రాత్రి తంగెళ్ళమూడిలో అన్నదానంచేశారు. కొప్పురావూరు లిటిల్ సిస్టర్స్ ఆఫ్ ది పూర్ (వయోవృద్ధుల ఆశ్రమం) నందు జిల్లా వైఎస్సార్ సీపీ యాక్టివిటీ కార్యదర్శి వుయ్యూరు సతీష్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రార్థనలు చేశారు. పండ్లు పంచి పెట్టారు. ఎంపీపీ తుల్లిమిల్లి శ్రీనివాసరావు, జెడ్పీటీసీ సభ్యురాలు గోళ్ల జ్యోతి, మండల అధ్యక్షుడు ముడియాల మల్లికార్జునరెడ్డి, పార్టీ నాయకులు భీమవరపు కృష్ణారెడ్డి, మందాళ శివారెడ్డి, భీమవరపు విజయలక్ష్మి, షేక్ షబ్బీర్, జానీ, నంబూరు రాంబాబు, పెరుమాళ్ళ అనిల్, చాగంటి మురళి, సుంకర నర్సిరెడ్డి, గద్దల ప్రకాష్, లంకపల్లి శ్రీను, కల్లు నాగమల్లేశ్వరరావు, బద్దెపూడి రమేష్, సర్పంచి పిట్టు శివకృష్ణారెడ్డి, ఆత్మకూరి శేషిరెడ్డి, కొండమడుగుల వెంకటరెడ్డి, గోళ్ల శ్యాంముఖర్జీబాబు, బండ్లమూడి భానుకిరణ్, పల్లె నరేష్, పొందుగల కమల్, చక్రి, తలకాయల రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.



కాకుమాను: ఎస్సీ కాలనీలో నివాళులర్పిస్తున్న నాయకులు



నగరాలులో జరిగిన వేడుకల్లో వైఎస్సార్ సీపీ నాయకులు

అపర భగీరథుడు వైఎస్సార్



ప్రత్తిపాడు: ప్రత్తిపాడులో వైఎస్సార్ కాంస్య విగ్రహం ఎదుట 76 కేజీల భారీ కేక్ కట్ చేస్తున్న ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త బలసాని కిరణ్‌కుమార్, పార్టీ నేతలు

ప్రత్తిపాడు: జలయజ్ఞంతోపాటు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయంబర్స్‌మెంట్ వంటి సంక్షేమ పథకాలతో దేశ చరిత్రలోనే నూతన సువర్ణ అధ్యాయాన్ని లిఖించిన అపర భగీరథుడు వైఎస్సార్ అని వైఎస్సార్‌సీపీ ప్రత్తిపాడు నియోజకవర్గ సమన్వయకర్త బలసాని కిరణ్‌కుమార్ అన్నారు. ప్రత్తిపాడులో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం వైఎస్సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో బలసాని తొలుత వైఎస్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక ఇందిరాగాంధీ బొమ్మ సెంటరులోని విగ్రహం వద్ద కేక్ కట్ చేశారు. శాలివాహన సెంటరు, చిన్నపల్లె, రజక రామాలయం వద్ద నున్న వైఎస్సార్ విగ్రహాలకు, ప్రత్తిపాడు మండల పార్టీ కార్యాలయంలో వైఎస్ఆర్ చిత్రపటానికి బలసాని కిరణ్ స్థానిక పార్టీ నేతలతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ప్రజలకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా కిరణ్‌కుమార్ మాట్లాడుతూ వైఎస్సార్ ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా ఉన్నారన్నారు. తండ్రి కలలను సాకారం చేసే దిశగా ఆయన తనయుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముందుకు సాగుతున్నారని చెప్పారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ చల్లా హనుమంత్ యాదవ్, నియోజకవర్గంలోని ఆయా అనుబంధ విభాగాల అధ్యక్షులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

■ వట్టిచెరుకూరు మండలం పుల్లడిగుంటలో వైఎస్సార్ జయంతి వేడుకల్లో బలసాని కిరణ్ కుమార్ పాల్గొన్నారు. పాతమద్రాసు రోడ్డులోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్‌ను కట్ చేశారు. మండల పార్టీ కన్వీనర్ మన్నవ వీరనారాయణ, గ్రామ సర్పంచ్ పర్వీన్ సుల్తానా, సయ్యద్ నూరుల్లా, కుర్నూతల సర్పంచ్ గోపాలకృష్ణ, ఎంపీటీసీ శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి



సామ్రాజ్యంను అభినందిస్తున్న బలసాని కిరణ్‌కుమార్

ప్రత్తిపాడు: వైఎస్సార్‌సీపీ అంగన్‌వాడీ విభాగం రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన పెద్దిరెడ్డి సామ్రాజ్యం మంగళవారం గుంటూరు రూరల్ మండలం ఏటుకూరులోని పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌చార్జి బలసాని కిరణ్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీ పదవి రావడంలో సహకరించిన బలసానికి ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, అంగన్‌వాడీల సమస్యలపై పోరాడాలని బలసాని సామ్రాజ్యంకు సూచించి, ఆమెకు అభినందనలు తెలిపారు. వెంట పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

సేవా నిరతికి నిదర్శనం ఎన్‌సీసీ



ఎన్‌సీసీ విద్యార్థులతో కళాశాల యాజమాన్యం

ప్రత్తిపాడు: ఎన్‌సీసీ శిక్షణ సామాజిక సేవానిరతికి నిదర్శనమని ఆర్‌వీఆర్‌జేజీ ఇంజినీరింగ్ కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ అన్నారు. గుంటూరు రూరల్ మండలం చౌడవరంలోని కళాశాలలో మంగళవారం ఎన్‌సీసీ విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానోత్సవం నిర్వహించారు. ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డాక్టర్ కె.జగదీష్, కళాశాల సెక్రటరీ, కరెస్పాండెంట్ రాయపాటి గోపాల కృష్ణ, ట్రెజరర్ డా. కొండబోలు కృష్ణ ప్రసాద్, ప్రిన్సిపాల్ డా.కొల్లా శ్రీనివాస్, కళాశాల అకడమిక్ అండ్ ఆర్‌డీ డైరెక్టర్ డాక్టర్ కె.రవీంద్ర, డైరెక్టర్ ఫైనాన్స్ అడ్మినిస్ట్రేషన్ డా. ఎన్.వి. శ్రీనివాసరావు, కళాశాల ఎన్‌సీసీ (యూనిట్-1) బాలుర విభాగ ఆఫీసర్ లెఫ్టినెంట్ డాక్టర్ తారా చంద్, 1 (ఏ) ఇంజినీర్ కంపెనీ ఎన్‌సీసీ గుంటూరు ఆఫీసర్ కమాండింగ్ కల్నల్ నీరజ్ కుమార్, జె.సి.ఓ సుబేదార్ గంగారావు, హవల్దార్ గోవిందరాజు తదితరులు పాల్గొన్నారు.

సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించాలి



మాట్లాడుతున్న ఎంపీడీవో కె. శివపార్వతి

ప్రత్తిపాడు: సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకు ప్రభుత్వం తొమ్మిది థీమ్‌లను రూపొందించిందని ఎంపీడీవో కె. శివపార్వతి అన్నారు. ప్రత్తిపాడులోని మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీడీవో శిక్షణను ప్రారంభించారు. మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్‌లు,ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

వరిలో యాజమాన్య పద్ధతులపై అవగాహన



పెదకాకాని : రైతులు యాజమాన్య పద్ధతులపై అవగాహన పెంచుకోవడం ద్వారా తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించవచ్చని గుంటూరు వ్యవసాయ సహాయ సంచాలకులు ఎస్. మోహనరావు అన్నారు. పెదకాకాని మండలంలోని తక్కెళ్ళపాడు, రామచంద్రపాలెం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారి కె రమణకుమార్ అధ్యక్షత వహించారు. రామచంద్రపాలెం సర్పంచ్ పద్మజరాణి, ఉప్పలపాడు వెటర్నరీ డాక్టర్ మురళి, వీఏఏలు, రైతులు పాల్గొన్నారు.

పారిశ్రామిక వేత్త సత్యనారాయణ మృతి

చేబ్రోలు: చేబ్రోలుకు చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్త, వితరణశీలి పరిమి సత్యనారాయణ(78) సోమవారం రాత్రి ఆకస్మిక మృతి చెందారు. ఆర్య వైశ్య సంఘ నాయకులుగా గ్రామంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజల మన్ననలు పొందారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు, పీహెచ్‌సీలకు స్థలం దానంగా అందజేశారు. పేదలకు పెన్షన్లు, నిత్యావసర వస్తువులను అందజేశారు. ఆయన మృతి పట్ల పలువురు విచారం వ్యక్తం చేశారు. మంగళవారం జరిగిన అంత్యక్రియల్లో ఆర్యవైశ్య సంఘం నాయకులు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రం

చినకాకుమాను(కాకుమాను): అన్ని వృత్తుల్లో కెల్లా ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని ఎంఈఓ కె.ఎఫ్.కెన్నడీ అన్నారు. మండలంలోని చిన కాకుమాను మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తూ బదిలీ అయిన హెచ్ఎం అశోక్ దంపతులకు పాఠశాల ఆవరణలో మంగళవారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈఓ-2 కె.విజయ్ భాస్కర్, ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.


పీఎండీఎస్ కిట్‌తో నేలకు పోషక విలువలు



పొన్నూరు: మండలంలోని మునిపల్లెలోని పంట పొలాలను మంగళవారం జెడ్‌బీఎన్ఎఫ్ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ రాజకుమారి సందర్శించారు. రాజకుమారి మాట్లాడుతూ 32 రకాల విత్తనాలు కలిగిన పీఎండీఎస్ కిట్‌తో భూమిలో సేంద్రియ కర్బనం పెరిగి పీహెచ్ విలువ తగ్గుతుందన్నారు. నేలలో పోషక విలువలు పెరుగుతాయన్నారు. ఏవో వెంకటేశ్వరావు, వ్యవసా య విస్తరణ అధికారి ఐ.శ్రీకాంత్, కే.రామాంజనే యులు, కేబుజ్జి బాబు, వీరలక్ష్మి, శ్యాంబాబు, పాల్గొన్నారు.

■ మండలంలోని పచ్చలతాడిపర్రు, కట్టెంపూడి గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఏవో ఆర్. వెంకటేశ్వరరావు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

అనుమానాస్పదస్థితిలో వ్యక్తి మృతి



సంఘటనా స్థలంలో కరీముల్లా మృతదేహం

గుంటూరు రూరల్: నగర శివారులోని తురకపాలెం రోడ్డు జనచైతన్య ప్లాట్‌లో వ్యక్తి మృతదేహాన్ని గొర్రెల కాపరులు మంగళవారం గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. నల్లపాడు సీఐ వంశీధర్ సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఘటనా స్థలంలో ఉన్న మృతదేహాన్ని పరిశీలించారు. మూడు రోజులుగా షేక్ కరీముల్లా అనే వ్యక్తి కనిపించడం లేదని కుటుంబ సభ్యులు పట్టాభిపురం పోలీసులకు ఫిర్యాదు చేశారు. మృతుడిని షేక్ కరీముల్లాగా పోలీసులు గుర్తించారు. మూడు రోజుల క్రితం హత్య చేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. మృతుని శరీరంపై కత్తిగాట్లు ఉన్నట్లు గుర్తించారు. స్తంభాలగరువు నివాసిగా గుర్తించి మృతుని బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతుడి బంధువుల అనుమానితుల పేర్లు తెలపగా, వారు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.